# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 07 అక్టోబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 60

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




**తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు**



## జూబ్లీహిల్స్‌లో
# పోటాపోటీ

- ప్రధాన పార్టీల సమాయత్తం
- మళ్లీ గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి
- హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్
- బలమైన అభ్యర్థి వేటలో భాజపా

హైదరాబాద్: సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక తేదీ వచ్చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. నవంబరు 11న పోలింగ్ జరుగుతుంది. ఈ నెల 13న నోటిఫికేషన్ వెలువడనుండగా.. అప్పటి నుంచి నామినేషన్ల పర్వం మొదలవుతుంది. నామినేషన్ల దాఖలుకు గడువు ఈ నెల 21 వరకు ఉంది. కొన్ని నెలలుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భారత రాష్ట్ర సమితి.. ఎలాగైనా విజయం సాధించాలని అధికార కాంగ్రెస్ పార్టీ.. బలమైన అభ్యర్థిని బరిలోకి దింపాలని భాజపా పావులు కదుపుతున్నాయి.

# సుప్రీంకోర్టులో
## తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

**బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత**

**హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం**

**సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ**



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరపు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# రూ.9000 కోట్లు
## భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం



హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు.

**పరిశ్రమలు పెట్టే వారికి అన్నరకాల మద్దతు**

**హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం**

**సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ**



## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...
# కటింగ్ మాస్టర్

**రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం**

**మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు**

**సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

# సీజేఐపై సుప్రీంకోర్టులో దాడికి యత్నం

**బూటు విసరబోయిన 71 ఏళ్ల న్యాయవాది**

**తక్షణమే స్పందించి అడ్డుకున్న భద్రతా సిబ్బంది**

**ఇలాంటి బెదిరింపులు ప్రభావితం చేయలేవన్న జస్టిస్ గవాయ్**

**న్యాయవాది చర్యను తీవ్రంగా గర్హించిన ప్రధాని మోదీ, ఇతర నేతలు**

**నిందితుడి లాయర్ లైసెన్స్ రద్దు చేసిన బీసీఐ**

దిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. న్యాయవ్యవస్థ గౌరవానికి భంగంకలిగించేలా ఓ న్యాయవాది భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)పై కాలి బూటుతో దాడికి యత్నించాడు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దానిని అడ్డుకున్నారు. ఊహించని పరిణామంతో అక్కడున్న వారంతా ఆందోళనకు గురయ్యారు. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. కేసుల విచారణను కొనసాగించారు. సీజేఐపై దాడి యత్నాన్ని ప్రధాని మోదీ, పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్



చంద్రన్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఉదయం 11.35 గం.ల సమయంలో కోర్టు నం.1లో వాజ్యాలపై విచారణను కొనసాగిస్తుండగా రాకేశ్ కిశోర్ (71) అనే న్యాయవాది వేదిక వద్దకు వచ్చారు. వెంటనే తన కాలికున్న బూటును తీసి విసరబోతుండగా భద్రతా సిబ్బంది అడ్డుకుని అతనిని బయటకు తరలించారు. ఈసమయంలో ఆ న్యాయవాది.. 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అని నినదించడం వినిపించింది.




## మోగిన బీహార్ ఎన్నికల
# నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- అందులో 3.92 కోట్ల పురుషులు,
- 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు.



## ఎంఐఎం మాకు
# ఫ్రెండ్లీ పార్టీ

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**




# రాయదుర్గంలో ఎకరా 177కోట్లు
## వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

వేగుచుక్క

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ



బెంగళూరు: సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల
భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి –సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# ఎనికేపాడులో అగ్నిప్రమాదం

విజయవాడ విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎనికేపాడులోని ఓ ప్రముఖ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిల్వచేసే గోదాంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడితుండటంతో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. పొగ ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. స్థానికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు ఫైర్ సిబ్బంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

# రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷–లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెని ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.
ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి.హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్



హైదరాబాద్: రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని,
మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవెశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు.
రెండు నెలల పించన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు వేలంలో అత్యధిక ధరకు అమ్మకం



హైదరాబాద్: టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

## సుప్రీంతీర్పు శుభపరిణామం

### 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీప్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక
ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.
సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా





న్యూఢిలీ: బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల ప్రక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్
11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంధం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

వేగుచుక్క

# వల్లెపు మౌనిక యువతకు ఆదర్శం.





## వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్.

### గ్రూప్ 1లో డీఎస్పీకి ఎంపికైన మౌనికకు ఘనంగా సన్మానం.

**వేగుచుక్క న్యూస్, ములుగు జిల్లా:**

చదువుతోనే పేదల బతుకుల్లో మార్పు వస్తుందని చాటి చెప్పిన వల్లెపు మౌనిక నేటి తరం యువతకు ఆదర్శం అని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అన్నారు. ములుగు జిలా, మల్లంపల్లి గ్రామానికి చెందిన వల్లేపు మౌనిక గ్రూప్ 1లో డీఎస్పీకి ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలుపుతూ, వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ, వడ్డెర ప్రజలు నేటికి వెనుకబడి పోవడానికి ప్రధాన కారణం చదువు లేక పోవడం వల్లననేనని అన్నారు. తల్లిదండ్రులు కచ్చితంగా తమ పిల్లలను చదివించాలని అన్నారు. పేద కుటుంబానికి చెందిన మౌనిక కష్టపడి చదివి, ఎలాంటి కోచింగ్ లేకుండానే డీఎస్పీ కి ఎంపిక కావడం గొప్ప విషయమని అన్నారు. వారి తల్లిదండ్రుల పేరు నిలబెట్టిన మౌనిక ను ప్రతి వడ్డెర యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన జాతీయ వడ్డెర సంఘం నాయకులు మౌనికకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, గౌరవ అధ్యక్షులు రూపాని లోకనాథం, మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, మక్కల సరిత, జాతీయ సంఘం సీనియర్ నాయకులు పిట్ల గోపాల్, శివరాత్రి ఎల్లయ్య,
వల్లేపు చంద్రశేఖర్, ఉప్పుతోల్ల కోటి, తురక వీరబాబు, ఓర్సు బాలకృష్ణ, దండుగుల మల్లయ్య, ములుగు జిల్లా అధ్యక్షుడు గండికోట వెంకటస్వామి, బిక్షపతి, గొల్లెన వెంకటేష్, గండికోట నారాయణ, ఆలకుంట్ల కృష్ణ, సమ్మారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జరుపటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముద్దంగుల ఆంజనేయులు, వల్లేపు శ్రీనివాస్, గండికోట హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.




## ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారి భారత్, పాకిస్థాన్ మ్యాచ్

# నిర్వహించొద్దు

**ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు**

**భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఇంగ్లండ్**

మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్ – పాక్ మ్యాచ్ పెట్టడం అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఒకప్పుడు క్రికెట్ దౌత్యానికి మార్గంగా ఉండేదని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారిందన్నారు. ఇరు జట్ల మధ్య పోరు ఉద్రిక్తతలకు దారి తీస్తోందని వ్యాఖ్యానించారు."ప్రతిసారి ఐసీసీ టోర్నీల్లో భారత్– పాకిస్థాన్ మ్యాచ్ అవసరం లేదు. ఈ మ్యాచ్ జరుగుతుంది కాబట్టే ఐసీసీకి భారీగా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం 2023-27 బ్రాడ్‌కాస్ట్ హక్కుల విలువ సుమారుగా 3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐసీసీ బ్యాలెన్స్? షీట్?కు భారత్ – పాక్ మ్యాచ్‌లే కీలకం. కానీ ఇప్పుడైనా ఈ ట్రెండ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలి. వచ్చే టోర్నీలోనైనా ప్రతిసారీ ఇరుజట్లను తలపడే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి తగ్గిపోతుంది" అని అన్నారు. ఇక పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్?తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆసియా కప్‌లో ఏసీసీ నిబంధనల ప్రకారం టీమ్‌ఇండియా పోటీలో పాల్గొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఐసీసీ షెడ్యూల్‌పై అథర్టెన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆసియా కప్?లో భాగంగా వరుసగా భారత్ – పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు మ్యాచ్‌ల్లో వివాదాలు తలెత్తగా ఫైనల్లో పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ భారత మహిళల జట్టు పాకిస్థాన్?తో తలపడింది. ఆదివారం జరిగిన మ్యాచ్?లో 88 పరుగుల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. రిచా ఘోష్, హర్లీన్‌లు రాణించడంతో మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని చుట్టేసింది. టోర్నీలో హర్మన్‌ప్రీత్ జట్టుకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం. ఇదిలా ఉండగా భారత మహిళల వన్డేకప్?లో? సంచలనం సృష్టించిన క్రాంతి గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్?, పాక్? మధ్య జరుగుతున్న చర్చలన్నింటినీ తాను పట్టించుకోనని స్పష్టం చేసింది. 'నా విధి బౌలింగ్? చేయడం, నేను నా పని మీద మాత్రమే దృష్టి పెడతాను.' అని మ్యాచ్? తర్వాత జరిగిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్?లో క్రాంతి గౌడ్? అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని చిత్తుచేసింది. మొదట భారత్ 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్. రిచా ఘోష్ కీలక ఇన్నింగ్స్ అందించింది. జెమీమా, ప్రతీక రావల్ చక్కగా రాణించారు. క్రాంతి గౌడ్, దీప్తి శర్మ విజృంభించడంతో ఛేదనలో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. ఈ పోరులో సిద్రా అమిన్ పోరాటం ఏమాత్రం సరిపోలేదు. ? ?

# టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యత

దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్దంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు. తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు.

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

## వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!

భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి.






## పక్కాగా అసైన్డ్, భూదాన్, ప్రభుత్వ భూముల సర్వే.

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 06**

: జిల్లాలోని ఆయా మండలాలో గల అసైన్డ్ భూములు, భూదాన్, ప్రభుత్వ భూముల సర్వేను పక్కాగా జరిపించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, అన్ని మండలాల తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా అసైన్డ్, భూదాన్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సర్వేయర్లచే పక్కాగా సర్వే జరిపించి, విస్తీర్ణం, హద్దులు, సర్వే నెంబర్ తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామాల వారీగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో సేకరించిన దరఖాస్తుల కంటే ముందు ఆన్లైన్ లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆర్జీలను ఆయా మాడ్యుల్స్ లో విభజించిన నేపథ్యంలో, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలిస్తూ, రెవెన్యూ రికార్డులతో సరిపోల్చుకుని పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం గ్రామ పాలన అధికారుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఆర్డీఓ రాజేంద్రకుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, అన్ని మండలాల తహసిల్దార్లు, సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ శత్రువులుగా రెడ్లను ప్రకటిస్తాం.

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**

బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని రిజర్వేషన్ వ్యతిరేకులైన రెడ్డి జాగృతి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదని, బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని సుప్రీంకోర్టులో వారు వేసిన పిటీషన్ ను కోర్టు డిస్మిస్ చేయడమే ఇందుకు నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు .

హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ రిజర్వేషన్ల పెంపు హైకోర్టు సుప్రీంకోర్టు కేసులు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లను అన్యాయంగా అడ్డుకోవాలని రెడ్డి జాగృతి చూస్తుంటే ప్రధాన పార్టీలైన ఆది నాయకులు ఎవరు స్పందించడం లేదని, చిన్న చిన్న విషయాలకు స్పందించే పార్టీల అధినేతలు రెడ్డి జాగృతి చేస్తున్న ప్రయత్నాలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు

బీసీల రిజర్వేషన్ల విషయంలో బిజెపి పార్టీ మొదటి నుండి రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తు, బిసిల విషయంలో డోకాబాయి చేస్తుందన్నారు

అసెంబ్లీలో మద్దతు ఇచ్చినట్టే ఇచ్చి చట్టం ఆమోదం పొందే విషయంలో కనీసం ప్రయత్నించకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని ఆయన ఫైర్ అయ్యారు. బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర గవర్నర్ ను ఒప్పించి ఒక్క రోజులోనే రిజర్వేషన్లు

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా పూలే అంబేద్కర్ విగ్రహాల వద్ద బీసీల నిరసనలు చేపడతాం. బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులపై రాజకీయ పార్టీల అధినేతలు ఎందుకు స్పందించడం లేదు?బీసీల ధోకబాయి పార్టీ బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించక పోవడానికి కారణం బిజెపి నే సుప్రీంకోర్టు తీర్పుతో నైనా బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలి రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకపోతే రాష్ట్ర గవర్నర్ రాజీనామా చేయాలనీ ఉద్యమిస్తాం రిజర్వేషన్లు అడ్డుకునే రెడ్లది ఆధర్మమైనది, బీసీల పోరాటం న్యాయమైనది. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాలను ఇప్పటికైనా రెడ్లు విరమించుకోవాలి. బీసీ సంఘాల అత్యవసర సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక.**

ఆమోదం పొందేలా చేయొచ్చుని కానీ బిజెపి పార్టీ ఆ ప్రయత్నం చేయడం లేదంటే ఆ పార్టీకి బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం ఇష్టం లేదని ఆయన ఆరోపించారు

బీసీ రిజర్వేషన్ల హైకోర్టు సుప్రీంకోర్టు లో స్టే ఇవ్వలేదని, హైకోర్టు సుప్రీంకోర్టుల తీర్పులతో అయినా రాష్ట్ర గవర్నర్ ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ల చట్టాన్నీ ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర గవర్నర్ రాజీనామా చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు బీసీలు తినే కంచంలో మన్ను పోసినట్టు రెడ్డి జాగృతి నేతలు వ్యహరిస్తున్నారని, బీసీ రిజర్వేషన్ అడ్డుకొని భవిష్యత్తులో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వాళు బీసీలకు రాజకీయ శత్రువులుగా మారోద్దని శ్రీనివాస్ గౌడ్ సూచించారు రెడ్డి నేతలు చేస్తున్న పోరాటం అధర్మమైనదని బీసీలు చేస్తున్న పోరాటం ధర్మమైనదిని ఇది గమనించాలని ఆయన కోరారు

బీసీ రిజర్వేషన్ల పట్ల రెడ్డి సమాజానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్ల పెంపు కు అండగా నిలబడి అసమానతలు లేని సమాజం రావడానికి వారు సహకరించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు

బీసీ రిజర్వేషన్ల పై చేస్తున్న కుట్రలను నిరసిస్తూ రేపు నేడు 7న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నియోజకవర్గ మండల కేంద్రాల్లో పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు ప్రజాస్వామ్యతంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిరసన కార్యక్రమాల ద్వారా రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పాలని బీసీలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు బీసీ సామాజిక తత్వవేత్త విజిఆర్ నారగోని మాట్లాడుతూ నాటి మండల్ కమిషన్ నుండి నేటి స్థానిక సంస్థల ఎన్నికల వరకు బీసీలకు అగ్రకులాలు రాజకీయంగా బద్ధ శత్రువులుగా వ్యవహరిస్తూ సైంధవుల్లాగా అడ్డుపడి బీసీలను రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు బీసీలు ప్రత్యేక రాజకీయ పార్టీగా అవతరించి ఓటు ద్వారా అగ్రకులాలకు బుద్ధి చెప్పి బీసీ రాజ్యాధికారం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ అగ్రకులాలోని మేధావులు విజ్ఞతతో వ్యవహరించి బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించి స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ఆయన కోరారు బీసీ రిజర్వేషన్ల కు గండి కొట్టాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణను ప్రకటించి ముందుకు సాగుతామని ఆయన తెలిపారు బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ విద్యావంతుల వేదిక సలహాదారులు ప్రొఫెసర్ బాగయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వకాధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాసు ముదిరాజ్, బీసీ కుల సంఘాల నేతలు ఉప్పరి శేఖర్ సాగర్, దీటి మల్లయ్య, బి మనీ మంజరి, మురళి మురళీకృష్ణ, చంద్రశేఖర్ గౌడ్, మహేష్ యాదవ్, సత్తయ్య గౌడ్, పిట్టల నగేష్ ముదిరాజ్, కౌల జగన్నాథం,వారాల శ్రీనివాస్, డాక్టర్ ప్రమీల, తారకేశ్వరి, సంధ్య, సమతా యాదవ్, వారాల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మన్సూర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై

# టీమిండియా కన్ను

### టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!

### బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!

వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2–0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు.

వేగుచుక్క
కీడిత ప్రజల గొంతుక...

# నా కుటుంబాన్ని నిలబెట్టారు సార్'..



తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' సినిమా శుక్రవారం వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ అయింది. ప్రమోషనల్ కంటెంట్ తోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ.. తొలి రోజే పాజిటివ్ టాక్ తో బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటింది. ఫస్ట్ డే ప్రపంచ వ్యాప్తంగా రూ.27 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన సక్సెస్ మీట్ లో మంచు మనోజ్ ఎమోషనల్ అయ్యారు.

మంచు మనోజ్ మాట్లాడుతూ.. "ఒక సక్సెస్ వేదిక మీద నిలబడినందుకు ఈరోజు నాకు చాలా హ్యాపీగా ఉంది. దాదాపు 10 – 12 ఏళ్ల తర్వాత నా ఫోన్ ఇలా మోగుతుంది. అందుకు డైరెక్టర్ కార్తీక్ కి థాంక్యూ. ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ చెప్పినట్టు ఈ సినిమా అందరికీ చాలా ఇంపార్టెంట్. కాకపోతే వాళ్ళందరూ సినిమాల మీద సినిమా తీస్తున్నారు. నాకు నిన్నటి నుంచి అందరూ విషెస్ చెబుతుంటే నాకు కలలాగే ఉంది. దాన్ని తీసుకోడానికి నాకు టైం పట్టింది. కార్తీక్ ఏం ఆలోచించి ఈ కథ రాశారో, నాకోసం ఓ పాత్ర రాసుకొని నన్ను అడిగారు. అందుకు ఎన్ని జన్మలు ఎత్తినా అతనికి రుణబడి ఉంటాను" అని అన్నారు.

"అన్నా.. మిరాయ్ సినిమా నిన్ను ఎక్కడికో తీసుకెళ్తుంది' అని కార్తీక్ చెబుతూ ఉండేవాడు. ఇది చాలండి అని అప్పుడే చెప్పాను. నేను ఎప్పుడు ఏదో కొత్తగా ట్రై చేయాలని వెతుకుంటుంటాను. అంతకముందు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా, ఎక్కడ కలిసినా 'అన్నా.. సినిమా ఎప్పుడు? కంబ్యాక్ ఇవ్వు మేము చూసుకుంటాం. నీకు హిట్ పడాలి. కంబ్యాక్ ఇవ్వు' అని అడుగుతుండేవారు. కంబ్యాక్ ఎప్పుడు అని అడిగినప్పుడల్లా 'వస్తున్నాను తమ్ముడు.. త్వరలో చేస్తాను' అని చెప్పేవాడిని. బయటికి ధైర్యంగా మాట్లాడుతున్నా, లోపల మాత్రం తెలియని భయం ఎప్పుడూ ఉండేది. చాలా సినిమాలు దగ్గర వరకు వచ్చి దూరమైపోతున్నాయి. అనుకుంది ఒకటయితే జరిగేది ఇంకొకటి. ఇలాంటి పరిస్థితుల్లో, సినిమాలు చేయకుండా ఏం చేయాలి అని ఆలోచిస్తున్న టైంలో కార్తీక్, తేజ, విశ్వప్రసాద్ నన్ను నమ్మి ఈ సినిమా చేశారు"

"కార్తీక్ లాంటి ఒక డైరెక్టర్ ని టెక్నీషియన్ నా లైఫ్ లో చూడలేదు. నేను దగ్గర నుంచి చూశాను. కార్తీక్.. నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నన్నూ నా కుటుంబాన్ని నిలబెట్టారు సార్. ఎప్పుడూ నాకు తెలియని ఒక భయం ఉండేది. ఇన్ని రోజులు ఎక్కడా చెప్పలేదు. నేను పెరిగినట్లుగా నా పిల్లల్ని పెంచగలుగుతానా? అలా చూసుకోగలుగుతానా? అని రోజూ నాకు ఒక చిన్న భయం ఉండేది. నాలో ఆ భయాన్ని చంపేశారు కార్తీక్ సార్. థాంక్యూ సో మచ్. నిజంగా దర్శకుడు చాలా కష్టపడ్డారు. మధ్యలో ఆయన డైరెక్టర్ గా ఒక సినిమా చేస్తే, దానికి మిక్స్డ్ రివ్యూస్ వచ్చాయి. ఎన్ని కామెంట్స్ వచ్చినా లెక్క చేయకుండా అదే టీంతో సినిమా చేశారు. దానికి నిర్మాత విశ్వప్రసాద్ సపోర్ట్ చేస్తూ, దాని కంటే పెద్ద సినిమా చేయడం నిజంగా గ్రేట్. ఎంతో పెద్ద గుండె ఉంటే తప్ప అలా చేయరు" అంటూ మనోజ్ ఎమోషనల్ గా మాట్లాడారు.

# నాకు బట్టలు వేయడమేంటి

కామెడీ వీడియోలతో క్రేజ్ సంపాదిం చుకున్న యూట్యూబర్ మౌళి తనూజ్.. ఒ90స్ అనే వెబ్ సిరీస్ తో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు 'లిటిల్ హార్ట్స్' సినిమాతో హీరోగా ప్రేక్షకులను పలకరించాడు. బిగ్ స్క్రీన్ మీద ఎంట్రీ ఇస్తూనే బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్నాడు. దీంతో మౌళి ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయాడు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు అతన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. మరికొందరు నేరుగా మౌళికి ఫోన్ చేసి కంగ్రాట్స్ చెప్పారు. తాజాగా హీరో విజయ్ దేవరకొండ ఈ మూవీ టీమ్ ని స్వయంగా తన ఇంటికి ఇన్వైట్ చేసి మరీ అభినందించారు. ఇటీవల 'లిటిల్ హార్ట్స్' సినిమా చూసిన విజయ్ దేవరకొండ చిత్రాన్ని బృందాన్ని అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మూవీ ఘన విజయం సాధించడంతో, వారిని తన ఇంటికి పిలిచి శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ ను కలిసిన వారిలో హీరో మౌళి తనూజ్, కమెడియన్ జయకృష్ణ, డైరెక్టర్ సాయి మార్తాండ్, డీవోపీ సూర్య బాలాజీ, మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి, ఇతర టీమ్ మెంబర్స్ ఉన్నారు. విజయ్ దేవరకొండకు కృతజ్ఞతలు చెబుతూ.. మౌళి ఈ ఫోటోలను ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ చేశాడు. సోదరుడిలా విజయ్ దేవరకొండ తమపై చూపించిన ప్రేమ, ఆయన చెప్పిన మాటల్ని ఎప్పటికీ మర్చిపోలేమని మౌళి పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ వీడియోని పంచుకున్నాడు. ఇందులో 'లిటిల్ హార్ట్స్' బృందం విజయ్ ఇంటికి వెళ్లడం, ఆయనతో సరదాగా మాట్లాడటం వంటివి చూపించారు. అంతేకాదు దూరం నుంచి విజయ్ దేవరకొండ ఇంటిని చూపిస్తూ, తనను ఇంటికి బిర్యానీ తినడానికి రమ్మంటున్నాడని 2 ఏళ్ల క్రితం నాటి ఓ వీడియో క్లిప్ ని మౌళి జత చేశాడు. అప్పట్లో కామెడీ కోసం విజయ్ దేవరకొండ తనను బిర్యానీ తినడానికి ఇంటికి ఇన్వైట్ చేశాడని చెప్పగా.. సరిగ్గా రెండేళ్ల తర్వాత నిజంగానే ఈ సీన్ రిపీట్ అవడంతో మౌళి ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. విజయ్ స్వయంగా తనకు స్టైలింగ్ చేయడం ఏంటంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.



"వారంలో అంతా మారిపోయింది. విజయ్ దేవరకొండ అన్న పర్సనల్ గా నాకు స్టైలింగ్ చేస్తాడని నా జీవితంలో ఎప్పుడూ ఊహించలేదు. లవ్ యు అన్నా. 'లిటిల్ హార్ట్స్' సినిమాకి సపోర్ట్ చేసిందనుకు ధన్యవాదాలు. 'రౌడీ' అవుట్ ఫిట్స్ బాగా నచ్చాయి" అని మౌళి రాసుకొచ్చాడు.

మౌళి షేర్ చేసిన వీడియోలో విజయ్ స్వయంగా మౌళి షర్ట్ సరిచేయడం, హ్యాండ్స్ ఫోల్డ్ చేయడం కనిపిస్తుంది. "విజయ్ దేవరకొండన్న నాకు బట్టలు వేయడమేంటి?.. వాట్ ఈజ్ దిస్?" అని మౌళి సంతోషంతో అంటాడు. చివర్లో వాళ్లకి నచ్చిన బట్టలు ప్యాక్ చేయండి అని విజయ్ అంటే.. మౌళి వాటి కాస్ట్ ఎంత ఉంటుందో అని రేట్ ట్యాగ్స్ చెక్ చేయగా, 'బిల్ ఏమి వేయడం లేదులేరా' అంటూ విజయ్ నవ్వించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది కదా నిజమైన సక్సెస్ అంటే అని నెటిజన్లు మౌళిని ప్రశంసిస్తున్నారు.

# మళ్లీ నిరాశే..

'అల్లుడు శ్రీను'తో పుష్కరం క్రితమే హీరోగా ఎంట్రీ ఇచ్చినా ఇండస్ట్రీలో నిలదొక్కుకునేందుకు దండయాత్ర చేస్తూనే ఉన్నాడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇటీవలే 'భైరవం'తో నిరాశ పరిచిన ఆయన తాజాగా ' కిష్కింధపురి 'తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలన్న ఆశతో హారర్ థ్రిల్లర్ జోనర్‌ని సెలక్ట్ చేసుకున్న బెల్లంకొండ ఈ మూవీపై భారీ ఆశలు పెట్టుకున్నాడు. ఊహించినట్లుగానే టీజర్, ట్రైలర్‌లకి మంచి రెస్పాన్స్ రావడంతో ఈసారి బెల్లంకొండ శ్రీనివాస్‌కి హిట్టు పక్కా అని అందరూ ఫిక్స్ అయిపోయారు. థియేటర్లలోకి వెళ్లిన 10 నిమిషాల తర్వాత ప్రేక్షకులు ఫోన్ పట్టుకుంటే తాను ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోతానని శ్రీనివాస్ ఇంటర్వ్యూలో చెప్పడం చూస్తే సినిమాపై ఆయనకున్న నమ్మకాన్ని తెలియజేసింది. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మాత సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రానికి 'చావు కబురు' చల్లగా మూవీ డైరెక్టర్ కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించారు. శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. స్టోరీ బాగానే ఉన్నా దాన్ని నడిపించడంతో డైరెక్టర్ ఫెయిల్ అయ్యాడని, చివర్లో అనుపమ పరమేశ్వరన్ దెయ్యంగా మారే సీన్ తప్ప సినిమా మొత్తం బోర్‌గా ఉందని రివ్యూలు వచ్చాయి. అదేరోజు విడుదలైన 'మిరాయ్' బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడం కూడా ఈ చిత్రానికి మైనస్‌గా మారింది.

టాక్‌కి తగినట్లుగానే 'కిష్కింధపురి'కి కలెక్షన్లు అంతంత మాత్రంగానే వచ్చాయి. తొలిరోజు రూ.4 కోట్ల గ్రాస్, రూ.2.5 కోట్ల నెట్ కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో నిర్మాతకి 40శాతం అంటే రూ.కోటి 60లక్షలు మాత్రమే వచ్చాయి. అయితే శని, ఆదివారాల్లో ఈ కలెక్షన్లు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్కెట్లో ప్రస్తుం మిరాయ్, కిష్కింధపురి తప్ప వేరే



సినిమాలు లేకపోవడం కలిసొచ్చేలా ఉంది. నటీనటులు, టెక్నీషియన్స్ రెమ్యునరేషన్, నిర్మాణం, ప్రమోషన్లు కలుపుకొని ఈ చిత్రానికి సుమారు రూ12 కోట్ల వరకు బడ్జెట్ అయినట్లు తెలుస్తోంది. టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో బిజినెస్ బాగానే జరిగింది. సినిమా మొత్తంగా రూ.25 కోట్ల గ్రాస్ వసూలు చేస్తే హిట్ జాబితాలో చేరుతుంది. అయితే తొలి రోజే కలెక్షన్లు నిరాశ పరచగా.. మిగతా రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# తేజ కెరీర్లోనే హయ్యస్ట్ కలెక్షన్లు



ఎంతోకాలంగా ప్రేక్షకుల్ని ఊరిస్తూ వస్తోన్న డైవోషనల్ ఫాంటసీ అడ్వంచర్ మూవీ శుక్రవారం (సెప్టెంబర్ 12) థియేటర్లలో అడుగుపెట్టింది. ప్రీమియర్స్‌తోనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం తొలిరోజు ముగిసేసరికి బ్లాక్‌బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. సినిమాటోగ్రాఫర్ నుంచి డైరెక్టర్‌గా మారిన కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడని ప్రశంసలు వస్తున్నాయి. ఇక సూపర్ యోధగా తేజ సజ్జా పోరాటాలు, బ్లాక్‌స్వార్డ్‌గా మంచు మనోజ్ విలనిజం, శ్రియ, రితికా నాయక్ నటన బాగుందని, అన్నింటికీ కంటే ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ అదిరిపోయిందని టాక్ వినిపిస్తోంది రామ్‌గోపాల్ వర్మ లాంటి వారైతే ఈ చిత్రం రూ.వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమంటూ ఆశాకానికెత్తేస్తున్నారు.

ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉండటంతో అందుకు తగినట్లుగా అడ్వాన్స్ బుకింగ్స్‌లో జోరు చూపించింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా నుంచి వస్తోన్న చిత్రం కావడంతో అందరి కళ్లు దీనిపైనే ఉన్నాయి. ' మిరాయ్ ' చిత్రం తొలిరోజు ఇండియా వైడ్‌లో రూ.12 కోట్ల నెట్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించారు. ఇది తేజకి కెరీర్ హయ్యస్ట్ ఫిగర్స్ కావడం విశేషం. గతంలో వచ్చిన 'హనుమాన్' తొలిరోజు ఇండియాలో రూ.8 కోట్ల నెట్ వసూలు చేసింది. సాక్నిల్క్ వెబ్‌సైట్ ప్రకారం.. 'మిరాయ్ చిత్రానికి శుక్రవారం తెలుగులో 68.59 శాతం, హిందీలో రూ.10.86 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. హిందీలో మార్నింగ్ షోలకు మరీ దారుణంగా 5.5 శాతం ఆక్యుపెన్సీ నమోదు కాగా.. పాజిటివ్ టాక్ రావడంతో సెకండ్ షోకి ఏకంగా 17 శాతానికి పెరగడం విశేషం. ఈ చిత్రం తెలుగులో రూ. 10.6 కోట్లు, హిందీలో రూ.1.25 కోట్లు, తమిళంలో రూ.5లక్షలు, మలయాళంలో రూ.5లక్షలు, కన్నడంలో రూ.5లక్షల నెట్ వసూళ్లు రాబట్టనట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఓవరాల్‌గా చూసుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం తొలిరోజు రూ.23-25 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు తెలుస్తోంది. నార్త్ అమెరికాలో తొలిరోజు రూ.7లక్షల డాలర్ల గ్రాస్ వసూలు చేసినట్లు మేకర్స్ అఫిషియల్ పోస్టర్ రిలీజ్ చేశారు.

కేవలం రూ.50 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులతోనే కాకుండా విమర్శకులతో సైతం ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ షాట్స్‌కి ఆడియన్స్ ఫిదా అయిపోతున్నారు. ఓ భారీ పక్షి కనిపించే సీన్స్‌కి అయితే విజిల్స్‌తో థియేటర్లు మార్మోగిపోతున్నాయి. తక్కువ బడ్జెట్‌తో ఇంత క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం మామూలు విషయం కాదని, భారీ బడ్జెట్ చిత్రాలు తీసే దర్శక నిర్మాతలు, హీరోలు 'మిరాయ్' చూసి పాఠం నేర్చుకోవాలని ప్రేక్షకులు హితవు పలుకుతున్నారు. ఈ దూకుడు చూస్తుంటే ఫస్ట్ వీకెండ్‌లోనే బడ్జెట్ రికవరీ చేసేసి సోమవారం నుంచి లాభాల్లోకి వెళ్లేలా కనిపిస్తోంది. ఈ చిత్రంలో పాటే రిలీజైన 'కిష్కింధపురి' కూడా పాజిటివ్ టాక్ తెచ్చుకోవడంతో తెలుగు సినీ ఇండస్ట్రీలో చాలారోజుల తర్వాత పండగ వాతావరణం కనిపిస్తోంది. సెప్టెంబర్ 25న 'ఓజీ' వచ్చేవరకు మరే పెద్ద సినిమాలు లేకపోవడంతో ఈ రెండు చిత్రాలు రెండు వారాల బాక్సాఫీస్‌ని దున్నేసుకునే అవకాశం దక్కింది.

# బాహుబలి 2 రికార్డు బ్రేక్



సినిమాలో భారీ హంగులు, స్టార్ క్యాస్టింగ్ లేకపోయినా కంటెంట్ ఉంటే చాలు హిట్ చేస్తామని ఇటీవల కాలంలో ప్రేక్షకులు చాలాసార్లు నిరూపించారు. హీరో హీరోయిన్లు తెలియకపోయినా కథ నచ్చితే చాలు ఆడియన్స్ నెత్తిన పెట్టుకుంటున్నారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల వచ్చిన ' లోక చాప్టర్ 1 చంద్ర ' (తెలుగులో ' కొత్తలోక '). కేవలం రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన చిత్రం రెండు వారాలు ముగిసేసరికే రూ.200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇందులో మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ అద్భుత శక్తులున్న యువతిగా కనిపించింది. హలో, చిత్రలహరి, రణరంగం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ భామ ఇక్కడ పెద్దగా పేరు తెచ్చుకోలేకపోయింది. మలయాళ చిత్రం 'ఆంటోనీ'లో బాక్సర్‌గా కనిపించి మెప్పించింది. ఈ మూవీ తెలుగు వెర్షన్ ఓటీటీలో హిట్ అయింది. ఇండియాలోనే తొలి సూపర్ ఉమెన్ మూవీగా తెరకెక్కిన 'లోక చాప్టర్ 1 : చంద్ర' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. రిలీజైన 15 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లు దాటిన ఈ చిత్రంలో మలయాళంలో అరుదైన రికార్డు క్రియేట్ చేసింది. రాజమౌళి, ప్రభాస్ కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి 2' కేరళలో రూ.73 కోట్లు వసూలు చేసింది. తాజాగా 'లోక చాప్టర్ 1: చంద్ర' మూవీ 15 రోజుల్లోనే మలయాళంలో 74.7 కోట్లు వసూలు చేసి 'బాహుబలి 2' రికార్డును దాటేసింది. సినిమాలో కంటెంట్ బలంగా ఉండటంతో బలమైన మౌత్ టాక్ సొంతం చేసుకుని భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. 15వ రోజు కూడా ఈ చిత్రం రూ.3.85 కోట్లు రాబట్టిందంటే సినిమాకి ఎంతంటి ఆదరణ దక్కుతుందో అర్థం చేసుకోవచ్చు. కేరళలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల జాబితాలో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న ఈ మూవీ నంబర్‌వన్ స్థానమే లక్ష్యంగా దూసుకుపోతోంది.

ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. ప్రేమ, శక్తి, త్యాగం వంటి అంశాలను ఈ ఫాంటసీ డ్రామాలో అద్భుతంగా చూపించాడు డైరెక్టర్. తండ్రి కనిపించకపోవడంతో తన అసాధరణ శక్తులను కనుగొనే 'చంద్ర' పాత్రలో కళ్యాణి ప్రియదర్శన్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శాంతి బాలచంద్రన్ అందించిన స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి ప్రాణంగా నిలిచింది. సంప్రదాయ జానపద కథలను, ఆధునిక సూపర్ హీరో ఎలిమెంట్స్‌ని కలిపి తెరకెక్కిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్‌తో పాటు, నాస్లెన్, శాండీ, అరుణ్ కురియన్, చందు సలీంకుమార్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు.

# ఆ స్టార్ హీరోతో నటించాలని ఉంది..



విశ్వక్‌సేన్‌తో 'అశోక వనంలో అర్జున కళ్యాణం' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ . ఆ తర్వాత 'హాయ్ నాన్న'తో చిన్న పాత్రతో మెరిసి ' మిరాయ్ 'తో ఛాన్స్ దక్కించుకుంది. తేజా సజ్జా హీరోగా నటించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలై బ్లాక్‌బస్టర్ టాక్ సొంతం చేసుకోవడంతో హీరోయిన్ రితికా నాయక్ ట్రెండ్‌లోకి వచ్చింది. దీంతో ఆమె కోసం నెటిజన్లు సెర్చ్ చేస్తున్నారు. ఫాంటసీ అడ్వంచర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించడంతో ఆమెకు అవకాశాలు క్యూ కట్టడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇందులో హీరోతో రొమాన్స్ చేయడానికి వీల్లేకుండా పోయింది. మరోవైపు యూట్యూబ్‌లో ట్రెండ్ అయిన 'వైబ్ ఉంది బేబీ' సాంగ్ సినిమాలో కట్ చేయడంతో ఆమెతో పాటు ఆడియన్స్ కూడా ఫీలవుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుణ్ తేజ్ సరసన ఓ చిత్రంలో నటిస్తోంది. కొరియన్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం వరుణ్ తేజ్‌కి 15వ సినిమా కావడం విశేషం. దీంతో పాటు తమిళ బైలింగ్యువల్ ' 'నాకు అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టం. నేను ఆయన ఫ్యాన్‌ని. తనతో నటించాలని ఎంతో ఆశగా ఉంది. అది హీరోయిన్‌గా అయినా సరే.. చిన్న పాత్ర అయినా సరే. బన్నీతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనేది నా కోరిక. అలాంటి అవకాశమొస్తే అస్సలు వదులుకోను' అంటూ తన మనసులోని మాట బయటపెట్టేసింది ఈ బ్యూటీ. దీంతో అప్పుడే నెటిజన్లు బన్నీ, రితికా కాంబోని ఊహించేసుకుంటూ పోస్టులు పెట్టేస్తున్నారు. 'మిరాయ్' బ్లాక్‌బస్టర్ హిట్‌ని ఖాతాలో వేసుకున్న రితికా అందంతో పాటు అభినయంలో కూడా మంచి మార్కులే కొట్టేసింది. అసలు 'అశోకవనంలో అర్జున కళ్యాణం'లో ఈమెను చూసి చాలామంది అచ్చ తెలుగు అమ్మాయేమో అని అనుకున్నారు. తన చిలిపితనం, అల్లరితో ఆ చిత్రంలో అంతలా ఆకట్టుకుంది. 'మిరాయ్' హిట్‌లో లక్కీ హీరోయిన్‌గా మారడంతో త్వరలోనే ఆమె కోరిక నెరవేరవచ్చని కొందరు అంటున్నారు. మొత్తంమీద ఈ బ్యూటీ పెద్ద ప్లానింగ్ మీదే ఉందని కామెంట్లు చేస్తున్నారు.

# ఓజీ అప్డేట్ ఇచ్చిన డీజే టిల్లు బ్యూటీ..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్లో వస్తున్న 'ఓజీ' చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. దసరాకు విడుదల కానున్న ఈ సినిమాని డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్, పోస్టర్లు ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. విజయ దశమి కానుకగా సెప్టెంబర్ 25న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'డీజే టిల్లు' బ్యూటీ కీలక అప్డేట్ ఇచ్చింది.

'ఓజీ' సినిమా నుంచి ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన ప్రమోషనల్ మెటీరియల్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'హంగ్రీ చీతా' బ్యాగ్రౌండ్ మ్యూజిక్.. 'ఫైర్ స్టార్మ్', 'సువ్వి సువ్వి' పాటలు ఆకట్టుకున్నాయి. ఈసారి విడుదల చేసే సాంగ్, వాటిని మించి ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సినిమాలో ఒక ఐటెం సాంగ్ ఉంటుందని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీంట్లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ నేహా శెట్టి ఐటెం భామగా కనిపించనున్నారని, ఆమె ప్రత్యేక పాత్రలో కనిపించనుందని టాక్ వచ్చింది. ఈ విషయాన్ని తాజాగా నేహా కన్ఫార్మ్ చేసింది.